e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 29-12-2025 సంపుటి : 1 సంచిక :192 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## పాకిస్థాన్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదు

2001-2008 మధ్య పుతిన్, జార్జ్ బుష్ మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణ బహిర్గతం

పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక సైనిక కూటమని బుష్‌తో పేర్కొన్న పుతిన్



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్‌ల మధ్య 2001 నుంచి 2008 మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణలు వెలుగులోకి వచ్చాయి. మిగతా 2లో

## హైదరాబాద్ పోలీసులకు థ్యాంక్స్ చెప్పిన అమెరికన్ సీఈఓ

క్రిప్టో కరెన్సీ సంస్థ కాయిన్ బేస్ పై ఇటీవల హ్యాకర్ల దాడి

తమ కస్టమర్ల డేటాను దొంగిలించే యత్నం జరిగిందన్న కాయిన్ బేస్ సీఈఓ

నిందితులకు సహకరించిన కాయిన్ బేస్ మాజీ సర్వీస్ ఏజెంట్.. అరెస్టు చేసిన హైదరాబాద్ పోలీసులు



అమెరికాకు చెందిన కాయిన్ బేస్ సంస్థ సీఈఓ బ్రియాన్ ఆర్మ్ స్ట్రాంగ్ హైదరాబాద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సైబర్ దుండగులను చాకచక్యంగా అరెస్టు చేశారంటూ మిగతా 2లో

## రష్యా 60 రోజుల కాల్పుల విరమణ పాటిస్తే.. శాంతి ప్రణాళిక రెఫరెండానికి రెడీ

క్లిష్టమైన ప్రాదేశిక నిర్ణయాలపై దేశవ్యాప్త రెఫరెండానికి జెలెన్‌స్కీ సుముఖత

60 రోజుల పాటు యుద్ధాన్ని ఆపితేనే అది జరుగుతుందన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు



ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ ఒక సాహసోపేతమైన ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. మిగతా 2లో

## 2026 నాటికి వెలిగొండ పూర్తి.



❋వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం అడుగులో వస్తోంది.

❋నూతన సంవత్సరంలో జాతికి అంకితం చేయాలని భావిస్తోంది.ఈ మేరకు పనుల్లో వేగం పెంచింది.

❋వెలిగొండ పనుల పురోగతిపై ప్రాజెక్ట్ అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం అడుగులో వస్తోంది. నూతన సంవత్సరంలో జాతికి అంకితం చేయాలని భావిస్తోంది. మిగతా 2లో

## జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై
# సీఎం చంద్రబాబు సమీక్ష

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది.

ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

జిల్లాల పునర్విభజనపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

గత నెల 27న ప్రభుత్వం జిల్లాల ఏర్పాటుపై ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

అప్పటి నుంచి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు.

ఈ గడువు నేటితో ముగియడంతో.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు వచ్చాయి.

ఈ అభ్యంతరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి, తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

**డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ జారీకి సన్నాహాలు**

**రాష్ట్రంలో 29కి పెరగనున్న మొత్తం జిల్లాల సంఖ్య**

**రాష్ట్రంలో అదే రౌడీయిజం**

**అభ్యంతరాల స్వీకరణ గడువు నేటితో ముగింపు**

**రాష్ట్రవ్యాప్తంగా 927 అభ్యంతరాలు నమోదు**

ముఖ్యంగా రాజంపేటను కడపలో, రాయచోటిని మదనపల్లె జిల్లాలో, గూడూరును నెల్లూరు జిల్లాలో, పొదిలిని ప్రకాశం జిల్లాలో, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో కలపడం వంటి అంశాలపై కూడా చర్చించారు. అందిన అన్ని అభ్యంతరాలను సమీక్షించిన అనంతరం డిసెంబర్ 31న పునర్విభజనపై తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.



ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## 'అన్ని గుర్తు పెట్టుకుంటాం.. రిటర్న్ గిఫ్ట్‌లు ఇస్తాం'



⌘వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను చూసి టీడీపీ నేతలు తట్టుకోలేక పోయారని.. జంతుబలి అంటూ నానాయాగీ చేశారంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు


⌘మరి బాలకృష్ణ సినిమా రిలీజ్ సమయంలో జరిగిన జంతుబలి కనపడలేదా?. చంద్రబాబు పుట్టినరోజు నాడు జరిగిన జంతుబలి కనపడలేదా?" అంటూ నిలదీశారు

⌘'మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు.

వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను చూసి టీడీపీ నేతలు తట్టుకోలేక పోయారని.. జంతుబలి అంటూ నానాయాగీ చేశారంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మిగతా 2లో

## ఐ-బొమ్మ నిర్వాహకుడు రవి కేసులో కీలక పరిణామం

ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రహ్లాద్ వెల్లేల పేరుతో రవి.. పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నాడు. అతను తన రూమ్‌మేట్ అని గతంలో పోలీసు విచారణ సందర్భంగా చెప్పాడు. దీంతో బెంగళూరు నుంచి ప్రహ్లాద్‌ను పిలిపించిన పోలీసులు.. కస్టడీలో ఉన్న ఇమంది రవి ఎదుటే అతన్ని విచారించారు. "ఇమంది రవి ఎవరో నాకు తెలియదు. నా పేరుతో రవి పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నట్టు తెలిసి షాక్ అయ్యా" అని ప్రహ్లాద్ పోలీసులకు చెప్పినట్టు సమాచారం. ప్రస్తుతం అతను బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ప్రహ్లాద్ డాక్యుమెంట్లు ఇమంది రవి దొంగిలించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. రేపటితో ఇమంది రవి పోలీసు కస్టడీ ముగియనుంది.



## రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలి



ఎముకలు కొరికే చలిలో వాళ్ల బాధ చూస్తుంటే..

రైల్వే లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అధికారులకు సూచించారు.

మండల పరిధిలోని చిన్నకోడూరు రైల్వే స్టేషన్ స్థలం నుండి బిట్లాపూర్ వరకు రైల్వే లైన్ పనులను పరిశీలించారు.

రైల్వే లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అధికారులకు సూచించారు. మండల పరిధిలోని చిన్నకోడూరు మిగతా 2లో

## అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ ముఠా
# ఎంతకైనా దిగజారుతోంది

**కత్తి తీస్తే కటకటాలకే.. గుర్తుపెట్టుకోండి**

మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు.

ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అని ప్రశ్నించారు.

నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు.



మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను మిగతా 2లో

## పోలవరం ప్రాజెక్ట్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలి




కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు కోరారు. ప్రజాప్రతినిధులంతా ఆ పేరు పెట్టేందుకు తమ వాణి వినిపించాలన్నారు. మంగళగిరిలో పెనుగొండ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో వివిధ జిల్లాలకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు నాగబాబు సమక్షంలో జనసేనలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు పార్టీలో చేరే నాయకులతో నాగబాబు ప్రతిజ్ఞ చేయించారు. గత వైకాపా ప్రభుత్వంలో వాళ్ల పథకాలకు జగనన్న తప్ప మరో పేరు పెట్టలేదని నాగబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అలాంటి సంస్కృతికి స్వస్తి పలికి.. రాష్ట్రానికి సేవ చేసిన వాళ్ల పేర్లను పెట్టిందని గుర్తు చేశారు. ఉమ్మడి గోదావరి జిల్లాలకు తాగునీరు అందించే పథకానికి అమరజీవి జలధార పేరు పెట్టి.. ఉపముఖ్యమంత్రి పవన్ అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు.

## ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్‌కు చెమటలు...
# మా అయ్య మొనగాడు

**ఒక్కోసారి ఎడమకాలి చెప్పుతో కొట్టాలనిపిస్తది**

**హైదరాబాద్ గల్లీల్లో పెరిగా**


**పెయింటింగ్స్ ఏసేటోడు సీఎం అయిండు**



"మా అయ్య మొగోడు, తెలంగాణ తెచ్చిన మొనగాడు. ఆయన పేరు నేను బరాబర్ చెప్పుకుంటా" అని కేటీఆర్ అన్నారు. తాను గుంటూరులో ఇంటర్ చదివితే రేవంత్ రెడ్డికి వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు. "రేవంత్ అల్లుడు కూడా ఆంధ్ర వ్యక్తే కదా? ఆయన చిట్టినాయుడు కాదు, భీమవరం బుల్లోడు" అంటూ వ్యక్తిగత విమర్శలు చేశారు.

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ నిర్వహించిన ఒక్క ప్రెస్ మీట్‌తోనే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని, అలాంటిది ఆయన మిగతా 2లో

## భీమవరం బుల్లోడు ఎవరో తేలింది?



▶▶పదేళ్లలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి బూతు పురాణాన్ని పరిచయం చేసింది మీరు కాదా? కేటీఆర్ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిలదీశారు.

▶▶సీఎం రేవంత్ రెడ్డిని అంత మాట అనడం సిగ్గు చేటని కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పదేళ్లలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి బూతు పురాణాన్ని పరిచయం చేసింది మీరు కాదా? కేటీఆర్ అని మిగతా 2లో

# గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట మహిళ ఆవేదన

- సిఐ తనను లం... అని తిట్టారని మహిళ ఆరోపణ
- తన కుమారుడిపై అన్యాయంగా గంజాయి కేసు నమోదు చేశారనీ మహిళ ఆరోపణలు
- 5 రోజులు క్రితం తన కొడుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి నిర్బందించి ,చిత్ర హింసలకు గురిచేసి ఈరోజు గంజాయి తీసుకువచ్చి ఫోటోలు తీసి కేసు ఒప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు చేసిన మహిళ
- జరిగిన ఘటనపై ఉన్నత అధికారులు విచారణ నిజ నిజాలు తేల్చాలని






తల్లిదండ్రుల డిమాండ్

**తాడేపల్లి క్రైం. గాయత్రి వార్తలు**
తాడేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఓ మహిళ గంటపాటు హాల్ చల్ చేసింది. తన కుమారుడితో పాటు మరి కొంతమంది యువకులపై అక్రమ కేసు బనాయిస్తున్నారని కన్నీటి పర్యంతం అయ్యింది.ఇంట్లో ఉన్న తన కొడుకుని తీసుకు వెళ్లి పోలీసులు అక్రమ గంజాయి కేసు నమోదు చేస్తున్నారని ఆరోపణలు చేసింది. తన కుమారుడి కోసం పోలీస్ స్టేషన్ కు వెళితే తనను లంజ అంటూ బూతులు తిట్టారని మహిళ ఆరోపణలు చేసింది. తన కుమారుడు గంజాయి తాగి ఉండొచ్చు కాని గంజాయి అమ్ముతున్నారనీ కేసు నమోదు చేయడం అన్యాయమని మహిళ ఆవేదన. నమ్మకంగా ఇంట్లో ఉన్న వారిని తీసుకువెళ్లి 5 రోజులు నిర్బంధించి చిత్ర హింసలకు గురిచేసి కేసు ఒప్పుకోవాలని వేధిస్తున్నారని మహిళ తెలిపింది. అటుగా వెళ్తున ఓ టీడీపీ మాజీ కౌన్సిలర్ కాళ్లు పట్టుకుని తనకు పట్టుకుని తన కొడుకుపై పోలీసులు అక్రమ కేసు నమోదు చేస్తున్నారని పోలీసులతో మాట్లాడి న్యాయం చేయాలని మహిళ కాళ్లు పట్టుకుని ప్రాధేయ పడటం గమనార్హం.. ఇదిలా ఉంటే పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలుప్తున మహిళతో సిఐ నీలాంటి వాళ్ళను నేను చాలా మందిని చూసాను ఏమి చేయాలో మాకు తెలుసుఅంటూనే పోలీసుల విధులకు ఆటంకం కలిగించెందని సదురు మహిళ పై కేసు నమోదు చేయాలని సిబ్బందికి సిఐ తెలపడం గమనార్హం..నోట్: గంజాయి లాంటి మహమ్మారి సమాజానికి హానికరమే కానీ గంజాయి అమ్మేవారిని కాకుండా అమాయకులపై కేసులు నమోదు చేయడం ఆపాలని కోరుతున్న తల్లిదండ్రులు..

# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన పాస్టర్ పుష్ప రాజ్

**పెదకూరపాడు : డిసెంబర్ 28 గాయత్రి వార్తలు**



దైవచింతనతో ప్రశాంతతను పొందవచ్చునని కడప జిల్లా పెంతుకోస్తు సంఘం అధ్యక్షులు పాస్టర్ పుష్పరాలు అన్నారు. మండలములోని 75 త్యాలూరు లో ఆదివారం పెంతుకోస్తు దేవాలయం ఐదవ వార్షికోత్సవ వేడుకలు పాస్టర్ జొన్నకూటి జై రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పాస్టర్ పుష్పరాజు మాట్లాడుతూ నూతన సంవత్సరం నూతన ఆలోచనలతో, మంచి నిర్ణయాలతో క్రీస్తు చూపిన బాటలో నడవాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను, డైరీలను ఆవిష్కరించారు. స్థానిక సంఘ కాపరి పాస్టర్ జయరావు మాట్లాడుతూ యవ్వన దశలోనే మంచి నడవడికి నడవాలని తెలిపారు. రాసుకోవచ్చు వేడుకలకు సహకరించిన వనస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ గుంటూరు బాబురావు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పెద్ద ట్రస్టు సంఘస్తులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ముగ్గుల పోటీలు.

**అమరావతి డిసెంబర్ 28 గాయత్రి వార్తలు**



శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారేపల్లి పుష్పలత, ఎర్ర సరోజ, చేగు దివ్య, ధూపగుంట్ల విజయ, కందుల కుసుమ, గార్లపాటి గోపి, రామకృష్ణ, నందిగామ పవన్ రాజా, చేగు రాము తదితరులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు

**పెదకూరపాడు :గాయత్రి వార్తలు**




మండల పరిధిలోని 75 తాళ్లూరు సిపిఐ సమితి ఆధ్వర్యంలో శనివారం సిపిఐ సీనియర్ నాయకులు చిల్లపల్లి పానయ్య ఏర్పాటు చేసిన నూతన సిపిఐ దిమ్మను 75 తాళ్లూరు బస్టాండ్ సెంటర్ వద్ద చీఫ్ సిపిఐ కార్యాలయంలో ను ఎర్ర జండా ఆవిష్కరించారు.భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ సందర్భంగా సిపిఐ కార్యాలయం వద్ద కేక్ ని కట్ చేశారు.ఈ సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో నాటి నుండి నేటి వరకు సిపిఐ ఎన్నో పోరాటాలు,ఎన్నెన్నో త్యాగాలు చేసిందని అమరవీరుల మాజీ ఎమ్మెల్యే లక్ష్మయ్య స్ఫూర్తిగా రానున్న కాలంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనిపిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల్ని ప్రతిఘటించాలని వారన్నారు.నరసరావుపేట ప్రాంతంలో అనేక కాలనీలను భూసంస్కరణను పంపిణీ చేసి అనేకమంది పేదలకి ఇళ్ల స్థలాలు కాలనీలను ఏర్పాటు కు సిపిఐ ఎనలేని కృషి చేసిందని మౌళిక వసతులు కల్పించడంలో పోరాటాలు చేశారన్నారు.సమ సమాజ స్థాపన కోసం ఆర్థిక అసమానతలు లేని,కులం లేని,మతం లేని,ఆర్థిక దోపిడీ లేని వ్యవస్థ కోసం పోరాటాలని కొనసాగిద్దామని శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి పటాన్ నాగుల మీరా, పెద్దకూరపాడు సిపిఐ కార్యదర్శి నేలపాటి ఏసోబు, బి విశ్వనాథం,శాఖా కార్యదర్శి సిగ్గు వెంకటేశ్వరరావు,ఆటో వర్క సీనియర్ నాయకులు ఎస్కే సుభాని బి వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి... జిల్లా కార్యదర్శి ఆంజనేయులు నాయక్

**రెంటచింతల: గాయత్రి వార్తలు**




కేంద్ర,రాష్ట్ర విధానాలను నిరసిస్తూ ఈ నెల 31 నుంచి 2026 జనవరి 4వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తున్న అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా కార్యదర్శి ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు. శనివారం రెంటచింతలలో చలో విశాఖ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పోరేట్ కు కొమ్ముకాస్తు అందులో భాగంగా విశాఖ స్టీల్ ప్లాంట్ తో సహా అన్నీ ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పోరేట్ వారికి అమ్మడాన్ని ఖండించడంతోపాటు లేబర్ కోర్స్ రద్దు చేసే వరకు సీఐటీయు పోరాడుతుందన్నారు. సర్వ సంపధలు సృష్టించేది కార్మిక వర్గం ఒక్కటేనన్నారు. వ్యవసాయ, కార్మిక ఉపాధి చట్టాలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ద్వంశం చేసి వ్యవసాయ కార్మికుల పొట్టలను కొట్టినట్లు ఆరోపించారు. నిత్యవసర సరుకుల ధర పెరుగుదల ఆకాశాన్ని అంటుతున్నా సామాన్య, ఉద్యోగుల జీతాలు నామమాత్రంగానే ఉన్న ఆదానీ, అంబానీ వంటి కార్పోట్ల ఆస్తులు. అమాంతంగా వందరెట్లు పెరిగాయన్నారు. అసమానతలు, పేదరికం ఎన్నడులేని స్థాయికి చేరుకోవడానికి కేంద్ర, రాష్ట్ర విధానాలే కారణమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తిక్కా నాగేశ్వరరావు, నాయకులు మహంకాళి ప్రకాశరావు, వ్యవసాయ కార్మిక నాయకులు ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# నకరికల్లు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్.పి.

- సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి-
  పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు.

**నకరికల్లు: డిసెంబర్ 27 గాయత్రి వార్తలు**



మండల కేంద్రమైన పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుదారుని సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా చొరవ చూపాలని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా నకరికల్లు స్థానిక పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాలలో అల్లర్లు జరగకుండా నివారించడానికి ప్రతీ గ్రామానికి ఒక్కొక్క పోలీసును కేటాయించామని తెలిపారు.రౌడీ షీటర్లు పద్దతులు మార్చుకొని నడుచుకోవాలని,లేని యెడల వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అద్దంకి నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో సత్తెనపల్లి రూరల్ సీఐ పీ.కిరణ్, ఎస్సై కే.సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు గుర్తించి పరిష్కరించడమే వందరోజుల పర్యటన - ఎమ్మెల్యే భాష్యం

**పెదకూరపాడు డిసెంబర్ 27 గాయత్రి వార్తలు**



మండలంలోని కాశిపాడులో ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటనలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.24వ రోజు గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు .త్వరితగతిన సమస్యలు పరిష్కారం అయ్యేలా పని చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్దే లక్ష్యంగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుందని ఎమ్మెల్యే అన్నారు.ప్రజలకు వచ్చిన ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.

# రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**బాపట్ల: డిసెంబర్ 27 గాయత్రి వార్తలు**



మండలంలోని ముత్తాయ పాలెం గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జి.యస్ పథకం కింద రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మెన్ కావురి శ్రీనివాసరెడ్డి, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, నరసింహారావు,మునేస్వరావు మరియు తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకరికల్లు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్.పి.

- సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి.
- పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు.

**గాయత్రి వార్తలు**



నకరికల్లు, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుదారుని సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా చొరవ చూపాలని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా నకరికల్లు స్థానిక పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాలలో అల్లర్లు జరగకుండా నివారించడానికి ప్రతీ గ్రామానికి ఒక్కొక్క పోలీసును కేటాయించామని తెలిపారు.రౌడీ షీటర్లు పద్దతులు మార్చుకొని నడుచుకోవాలని,లేని యెడల వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అద్దంకి నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో సత్తెనపల్లి రూరల్ సీఐ పీ.కిరణ్, ఎస్సై కే.సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి నెలా నాలుగో శనివారం...

**దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక: జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**



**నరసరావుపేట: డిసెంబర్ 27 గాయత్రి వార్తలు**
జిల్లాలో ఇక నుంచీ ప్రతి నెలా నాలుగో శనివారం కలెక్టరేట్ లో దివ్యాంగులకు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. అందులో భాగంగా ఉదయం ఎస్సీ, ఎస్టీలతో పాటూ దివ్యాంగుల కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నామన్నారు. ప్రతి సోమవారం అందరితో పాటూ అర్జీలు సమర్పించడంలో దివ్యాంగులు ఇబ్బందిపడటం గుర్తించానని, విభిన్న ప్రతిభావంతులు అర్జీలు సమర్పించడానికి ప్రత్యేక వేదిక కల్పించాలనే ఆలోచనతో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్య అవసరం.

పెదకూరపాడు గాయత్రి వార్తలు



మండలంలోని లగడపాడు గ్రామంలో శనివారం సాయంత్రం ఎంపీపీ స్కూల్ లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యంగా ఉండాలని హెచ్ఎం సురేష్ అన్నారు. భవిష్యత్తులో మెరుగైన అవకాశాలను పొందుతూ, పాఠశాలల్లో చదువుకు ఎంత ప్రాధాన్యతతో చదువుకుంటూ క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని విద్యావేత్తలు, అధికారులు సూచిస్తున్నారు.అందుకు తగిన విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నండూరి సురేష్ విద్యార్థిని విద్యార్థుల ఆటలకు ప్రాధాన్యతనుస్తూ ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు..

# సిసి రోడ్లలో నాణ్యత డొల్ల...

గాయత్రి వార్తలు



మండలంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్లు నాణ్యత లేకుండా నిబంధనలను పాటించకుండా నిర్మిస్తున్నారని ఆయా గ్రామాల్లోని స్థానిక ప్రజలు వాపోతున్నారు. నాణ్యత లోపంతో ఏర్పాటు చేసే రోడ్లు ఎక్కువ కాలం మన్నటంలేదని వారన్నారు. వేసిన కొద్ది రోజుల్లోనే పగులు రావడం సైడ్ బర్మలు లేక కింద స్టాండర్డ్ లేక సిసి రోడ్లు డొల్లగా కనిపిస్తున్నాయని స్థానిక ప్రజలు తెలిపారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు కూడా స్థానిక మండల నాయకులతో కుమ్మక్కై పంచాయతీరాజ్ ఏ ఈ తో కలిసి పర్సంటేజ్ లతో కాలం గడుపుతూ, నిర్మాణాలు చేపట్టే ప్రదేశంలో కనీస తనిఖీలు కూడా చేపట్టడం లేదని స్థానిక ప్రజలు తెలిపారు. పంచాయతీల ద్వారా చేపట్టే ప్రతి సిసి రోడ్డు కాంట్రాక్టర్ల తో కుమ్మక్కై పర్సంటేజీలతోనే నిర్మాణాలు జరుగుతున్నాయని వారన్నారు. నియమ నిబంధనలతో కూడిన టెండర్లు పిలిచి సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని స్థానిక మండల ప్రజలు కోరారు.

# బాపట్లలో పర్యటించిన గవర్నర్



బాపట్ల: డిసెంబర్ 28 గాయత్రి వార్తలు

వ్యక్తిగత పర్యటన నిమిత్తం ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బాపట్లలో పర్యటించారు.బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. జిల్లాలో ఉన్న సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వారు అని గుర్తింపు !



పట్టణానికి చెందిన ధాన్యం వ్యాపారి భార్యను ఆర్యవైశ్య ఆడపడుచు కోడూరి జ్యోతి బెదిరించి పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి సెల్లో వేసే ప్రయత్నం చేసిన పోలీసులు. తరచూ సిఐ వేధిస్తున్నాడని కత్తితో పోలీస్ స్టేషన్ లోనే చెయ్యి కోసుకొని ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ. బలవంతంగా పోలీస్ స్టేషన్కు ఎందుకు తీసుకువస్తున్నారు పరువు కన్నా ప్రాణం ముఖ్యం అని కత్తితో చెయ్యి కోసుకున్న మహిళ..గాయపడిన మహిళను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించిన పోలీసులు..తమ పై ఏ కేసు లేకుండా పోలీస్ స్టేషన్కు ఎందుకు తీసుకువస్తున్నారు.. మహిళలను రాత్రి 7:30 గంటల తరువాత పోలీస్ స్టేషన్ తీసుకురాకూడదని సీఐ కి తెలియదా? అని బాధితురాలు ఆరోపణ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ?

# మిర్చి యార్డు చైర్మన్ కుర్రాకు బుజ్జి సత్కారం



గుంటూరు డిసెంబర్ 28:గాయత్రి వార్తలు

మిర్చి యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావును పెదకూరపాడు మాజీ ఎంపీపీ బుజ్జి ఆదివారం శాలువా కప్పి సత్కరించారు. టిడిపిలో కష్టపడి పనిచేస్తున్న అప్పారావు కు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి వరించడం ఎంతో సంతోషమన్నారు.. ఈ కార్యక్రమంలో వట్టికూటి శివరామకృష్ణయ్య, మన్నెం శ్రీనివాసరావు, ఆర్ పి రమేష్, వట్టికూటి సైదారావు, సాంబిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగింపుపై సంగారెడ్డి జిల్లా డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు కాంగ్రెస్ నిరసన

గాయత్రి వార్తలు



తెల్లాపూర్ జీహెచ్ఎంసీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ తెల్లా పూర్ జి హే చ్ ఎం సి డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి కాంగ్రెస్ నాయకులు తమ నిరసనను వ్యక్తం చేశారు. డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు గారు మరియు నాయకులు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించి, అహింస మార్గంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.పేదల జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు అజేయమైన గుర్తుగా ఉందని, అలాంటి పథకం నుంచి ఆయన పేరును తొలగించడం గాంధీజీ ఆశయాల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గాంధీజీ సిద్ధాంతాలు, విలువలను గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు గారు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి గారు, మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ గారు, మాజీ కౌన్సిలర్ భరత్ గారు, మాజీ సర్పంచ్ గాండ్లా శ్రీనివాస్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి గారు, జిల్లా మైనార్టీ కన్వీనర్ వాజీధ్ గారు, నావారి శ్రీనివాస్ రెడ్డి గారు, కుమ్మరి నర్సిహ్మా గారు తూర్పు శ్రీనివాస్ గారు, కావాలి రాములు ,గారు గండ్లా పర్స రాములు గారు, వినోద్ కుమార్ గారు, సంగెం పెంటయ్య గారు ,నరేందర్ రెడ్డి గారు ,అరుణ్ రెడ్డి గారు ,నర్సింగ్ రావు గారు, గుళ్ళి రవి గారు ,కొల్లూరి శ్రీను ,కమలాకర్ ,మంగలి మహేష్ ,మంగలి ప్రశాంత్ ,బొర్రా సుధాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఉపాధ్యాయులు సమాజానికి మార్గనిర్దేశకులు: ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



గాయత్రి వార్తలు

సమాజాన్ని సరికొత్త దిశలో నడిపించే శక్తి ఉపాధ్యాయులకే ఉందని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు. సంగెం మండలంలోని లోహిత ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నూకల అంజివర్ధన్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయుడిగా, పీఆర్‌టీయూ సంఘ నాయకుడిగా అంజివర్ధన్ రెడ్డి అంకితభావంతో సేవలందించారని కొనియాడారు. ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయుడు పీఆర్‌టీయూ సంఘంలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి అదనపు గదుల నిర్మాణానికి తన ఎమ్మెల్సీ నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మహేందర్, ములుగు జిల్లా అధ్యక్షులు వే. యాకుబ్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సతీష్ రెడ్డి, భూపాలపల్లి ఏఎంఓ విజయపాల్ రెడ్డి, పత్రిక సంపాదక సభ్యులు ఎడ్ల ఉపేందర్ రెడ్డి, గాఫర్, సంగెం మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ గ్రౌండ్ నిర్మాణం నకు చీర్లదిన్నె డీలర్ చేయూత.

కనిగిరి : గాయత్రి వార్తలు



క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి చీర్లదిన్నె గ్రామానికి చెందిన డీలర్ కొప్పర్తి ఓబులరెడ్డి ఆర్థిక సహాయం ద్వారా చేయూత నిచ్చు చున్నారు. మానసిక వికాసానికి ఆరోగ్యానికి మానవాళి క్రీడలు ఎంతో గొప్పవిగా చెప్పవచ్చును. ఈ కంప్యూటర్ యుగంలో యూత్ ను ప్రో చ్ఛాహం అందించే దిశగా క్రీడాభివ ృద్ధి ఎంతో ఆకర్షణ గా ఉంటుంది. చీర్లదిన్నె మొగల్లూరు రోడ్డు డంపింగ్ యాడ్ సమీపంలో సర్వే నెంబర్ 8లో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు కు డీలర్ ఓబులరెడ్డి క ృషి అం దిం చుచున్నారు. తన సొంత నిధులతో అక్కడ వున్న స్థలాన్ని చదును చేయుచున్నారు. రాబోయే సం క్రాంతి పండుగ నాటికీ క్రికెట్ టోర్నమెంట్ ను శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ద్వారా ప్రారంభం జరుగునని డీలర్ ఓబులరెడ్డి తెలుపు చున్నారు.

# కనిగిరి ఎస్ ఐ బదిలీ

కనిగిరి :గాయత్రి వార్తలు

కనిగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ ఒంగోలు రైల్వే పోలీస్ స్టేషన్ జి ఆర్ పీ విభాగం నకు బదిలీ కావడం జరిగింది. ఈ మేరకు జిల్లా కార్యాలయం నుండి ఉత్తర్వులు వచ్చినవి. నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఎవరూ అనేది నిర?యం విషయం లో కొంత సమయం జరుగనున్నది.

# దమ్మపేటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ

గాయత్రి వార్తలు



కేంద్రంలో సంత రోడ్డు లో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దమ్మపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు సమావేశమై మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్నికి పూలమాలలు, పుష్పాలతో పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ముందస్తుగా దమ్మపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు జెండా ఆవిష్కరణ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పానుగంటి సుబ్బారావు, అత్తులూరి వెంకటేశ్వరరావు, రామబ్రహ్మం, చవ్వా పోలయ్య, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్నికి పూలమాలలు వేశారు. సేవాదళ్ సభ్యులు గట్ల సర్వేశ్వరరావు, అయ్యప్ప, ఉలవల రాంబాబు జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్, రాహుల్ గాంధీ నాయకత్వం, రేవంత్ రెడ్డి నాయకత్వం, జారే ఆదినారాయణ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. నాయకులు పగడాల రాంబాబు స్వీట్లు పంచి పెట్టించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు నాయకులు వేముల శ్రీను, వనమాల శ్రీనివాసరావు, గట్ల నాగరాజు, పగడాల కృష్ణ, బోయిన రామకృష్ణ, పసుమర్తి చిన్నబాబు, తాళ్ళ శంకర్, శ్రీరామమూర్తి, దాసరోజు రామారావు, పానుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి..


## – కామారెడ్డి జిల్లా జనసేన నాయకులు జీవన్ నాయక్

గాయత్రి వార్తలు

కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ దేవి విహార్ లో జనసేన పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన జిల్లా నాయకులు జీవన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి జనసేన కార్యకర్తలను కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

# శ్రీకాళహస్తికి చెందిన షేక్ జావిద్ ని సన్మానించిన పేట బ్రదర్స్ మిత్ర బృందం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, డిసెంబర్ 28 రిపోర్టర్ : మునిరత్నం



ఇటీవల గోవాలో జరిగినటువంటి నేషనల్ నేచురల్ బాడీ బిల్డర్ పోటీలలో శ్రీకాళహస్తికి చెందిన సచివాలయ ఉద్యోగి అయిన షేక్ జావిద్ భాషా వివిధ రాష్ట్రాల బాడీ బిల్డర్స్ తో పోటీపడి ప్రథమ స్థానంలో గెలిచి గోల్డ్ మెడల్ ను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకుడు పేట బ్రదర్స్ మాట్లాడుతూ షేక్ జావిద్ భాష ఈ గెలుపుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క గౌరవాన్ని మరియు మన శ్రీకాళహస్తి యొక్క గౌరవాన్ని నిలబెట్టడం చాలా గొప్ప విషయమని , అంతే కాకుండా ఇప్పటి యువతరానికి జావిద్ చాలా ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, నాదెండ్ల రాజేష్, మనీ, దినేష్, నవీన్, భాను ప్రకాష్, ముని చంద్ర, గోపి తదితరులు పాల్గొన్నారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.